

# ఒకే కథ - రెండు ముగింపులు

ప్రతాప రవిశంకర్

"సరిగ్గా నా జీవితంలో కూడా యిలాగే జరిగింది" చివరివరకూ కాలని సిగరెట్టును యాష్ ట్రేలో పడేస్తూ అన్నారు లాయరు విశ్వనాథం నా కళ్లల్లోకి చూస్తూ. చాలా ఆశ్చర్యమనిపించింది. ఆయన జీవితంలో కూడా యిలాగే జరిగిందా! మెరిసే కళ్లతో కుతూహలంగా ఆయన ముఖంలోకి చూశాను. నా కనులలోని కాంతిని, నా ముఖంలోని ఆశ్చర్యాన్ని, కుతూహలాన్ని గమనించినట్లు ఆయన చిన్న చిరునవ్వు నవ్వారు. రెండు నిముషాలు కనులు మూసుకొని ఆలోచించి ఏదో గుర్తుకొచ్చినట్లు తల పంకించి మొదలు పెట్టారు నాకేసి చూసి.

"నేను చాలా పేద కుటుంబంలో పుట్టాను. నాకు పదేళ్లున్నప్పుడు అమ్మా-నాన్న ఓ రైలు ఏక్సిడెంటులో పోయారు.

అప్పుడు ఫస్టుఫారం చదువుతున్నాను. నాకు అక్క చెల్లెళ్లు - అన్న తమ్ములు ఎవ్వరూ లేరు. బంధువులు కూడా ఎక్కువగా లేరు అనాథనైన నన్ను మా మామయ్య తన దగ్గిరికి తీసుకెళ్లాడు. నేనంటే ఆయనకు ఎంతో ప్రేమ. నాకూ ఆయనంటే ఎంతో ప్రేమ, గౌరవం. చదువులో చురుకుగా వుండేవాడిని. పదిహేనేళ్లకే ఎస్సెల్సీ పూర్తిచేశాను. మంచి మార్కులతో పాసైనాను. నాతోపాటే పెరుగుతూ వచ్చింది రమ. అన్నట్టు రమ ఎవరో నీకు తెలీదు కదూ? మామయ్య గుడ్డి కూతురు. అందవికారి. నేనంటే రమకు చెప్పలేనంత ప్రేమ, అభిమానం. కాని రమంటే నాకు ప్రేమలేదు. ఆమెను ఎవరు పెళ్లిచేసుకుంటారా అని రమ భవిష్యత్తును తల్చుకొని జాలిపడేవాణ్ణి. కాని నేనే చేసుకోవాల్సొస్తుందని అనుకోలేదు. బియ్యే పూర్తయిన తర్వాత రమను నన్ను చేసుకోమన్నాడు మామయ్య. ఆయనమాటలు విని నిర్ఘాంతపోయాను. చేసుకోనన్నాను. మరి అనాథనైన నిన్ను చేరదీసి చదువు చెప్పించింది ఎందుకు? అనడిగాడు. మామయ్య నన్ను పెంచింది చదువు చెప్పించింది తన గుడ్డి కూతుర్ని చేసుకోటానికే అని వూహించలేకపోయాను. ఆయన నానుంచి ప్రయోజనాన్ని ఆశించి నన్ను పెంచాడని తెల్సిన తర్వాత ఆయనమీద నాకున్న గౌరవం పోయింది. ఆయనంటే అసహ్యమేసింది. రమను చేసుకోనని చెప్పి ఇంట్లోనించి వచ్చేశాను. మామయ్య నన్ను తిట్టాడు. కృతఘ్నుడనన్నాడు. రమకూడా నన్ను ద్వేషించింది. విశ్వాసఘాతకుడనన్నది. అయినా నేను బాధపడలేదు. నిజమే వారికలాగే వుంటుంది. మొదట్లోనే నన్ను ఈ ఉద్దేశ్యంతో పెంచుతున్నానని ఆయన చెప్పివట్లయితే అప్పుడే ఇల్లువదిలి పోయేవాడిని" అంతవరకు చెప్పి ఆగారు విశ్వనాథం.

నేను మాట్లాడలేదు. మౌనంగా కూర్చున్నాను. ఆయన సిగరెట్‌ను పెదవుల మధ్య పట్టుకొని లైటర్‌తో వెలిగించుకుంటున్నారు.

ఒక్క విషయంలో తప్ప ఇప్పటివరకూ ఆయన జీవితానికీ నాజీవితానికీ ఎటువంటి సంబంధంలేదు. నేను పేదకుటుంబంలోనే పుట్టాను. నాకు తల్లితండ్రి వున్నారు. నాన్న తాలూకా ఆఫీసులో గుమస్తా. మరో ఏడాదిలో ఆయన రిటైరు అవుతాడు. తల్లి జబ్బు మనిషి. ఎప్పుడూ మంచంమీదే వుంటుంది. నాకు పెళ్లికావలసిన ఇద్దరు చెల్లెళ్లు వున్నారు. ఇతర ఆస్తులేవీలేవు రేపో మాపో పడిపోటానికి సిద్ధంగావున్న ఓ ఇల్లుతప్ప. నేను సంపాదించాలి. చెల్లెళ్ల పెళ్లిళ్లు చేయాలి. తల్లిదండ్రుల్ని పోషించుకోవాలి. నాకు బాధ్యతలు వున్నాయి. కాని ఇల్లువదిలి వచ్చేసిన విశ్వనాథంగారికి ఎటువంటి బాధ్యతా లేదు.

గట్టిగా పొగపీల్చి మళ్లీ మొదలుపెట్టారాయన.

"ఇంట్లోనించి బయటకు వచ్చేముందు నేను కళావతి విషయం ఆలోచించలేదు. తర్వాత ఆలోచించాను" ఇంకా ఏదో చెప్పబోతూ నాముఖంలోకి చూశారు. కళావతి ఎవరని అడగబోతున్న నేను ఆయనలా చూడటంతో అడగలేకపోయాను. "కళావతి ఎవరని అడుగుదామనుకుంటున్నావు కదూ?" అని అడిగారు. అవునన్నట్లు తలాడించాను.

ఏదో అనుభూతి పొందినట్లు ఫీలయి సన్నగా నవ్వారాయన. ఆయన నవ్వు చాలా విచిత్రంగా వుంది. అందంగావుంది. తమాషాగా నవ్వారాయన. అలా నవ్వినప్పుడు

ఆయన పెదవులు పొగాయి.

"తొలిసారిగా నాగుండెల్లో ప్రేమదీపాన్ని వెలిగించిన ఆడపిల్ల కళావతి చిరుగాలిలా నాజీవితంలో ప్ర వే శిం చిన అమ్మాయి. ఆ రో జు ల్లో నా ఆ రా ధ్య దే వ త. ఆ రోజుల్లో కళావతి లేకుండా నేను లేను. నేను లేకుండా క ళా వ తీ లే దు బియ్యే సెకండియర్‌లో నాకు కళావతితో పరిచయమైంది ఇప్పటికీ నాకు బాగా జ్ఞాపకం కళావతితో పరిచయమైనరోజు. ఆ రోజు కాలెజీలో స్త్రీకి విద్య అవసరమా ? అనవసరమా ? అనే అంశంమీద మాట్లాడమన్నారు. చాలా మంది విద్యార్థులు చాలా రకాలుగా తమ తమ అభిప్రాయాలను వెలిబుచ్చుతూ మాట్లాడారు. నేనూ మా ట్లా డా ను. మొదటి బహుమతి వచ్చింది ఆరోజు కాలేజినించి తిరిగివస్తుంటే దారిలో నన్ను కలుసుకుంది కళావతి నా ఉపన్యాసం ఆమెకెంతో నచ్చిందన్నది నా ఆదర్శాలకు, అభిప్రాయాలకు ఎంతో విలువ ఇచ్చింది తనవీ అలాంటి అభిప్రాయాలేనట తనపేరు కళావతనీ, తను బియ్యే ఫస్టియర్ చదువుతున్నదనీ చెప్పింది. థాంక్స్ చెప్పి వెళ్లిపోయాను అప్పటినించి తరచు కనిపిస్తూవుండేది కనిపించినప్పుడల్లా నవ్వుతూ మాట్లాడేది కళావతి అందమంతా ఆమె నవ్వులోనే వుంది అంత అందంగా వుంటుంది ఆమె నవ్వు విచ్చుకున్న గులాబీలా— వెన్నెల జల్లులా – కళావతి అందం నన్ను ముగ్ధుణ్ణి చేసేది ఆమెతో మాట్లాడుతున్నంతసేపూ నన్ను నేను మరిచిపోయేవాడిని నా కూతురుకంటే కూడా అందంగా వుంటుంది కళావతి" చెబుతూ మధ్యలో ఆగిపోయారు విశ్వనాథం వంట మనిషి గాజు గ్లాసులో హార్లిక్స్ కలుపుకువచ్చి టేబుల్ మీద పెట్టి అక్కడే నిల్చుంది త్రాగగానే గ్లాసు తీసుకువెళ్లటానికన్నట్లు

నాకూ మాధవికీ విచిత్రంగానే జరిగింది పరిచయం మాధవి నా క్లాసుమేటు టెర్మినల్ ఎగ్జామ్స్ అయ్యేవరకూ నాకూ మాధవికీ పరిచయం కాలేదు హాలీడేస్ తర్వాత కాలేజీ తెరిచారు మార్కులు చెప్పారు అన్ని సబ్జక్టులలో ఫస్టు మార్కులు నావే లెక్చరర్లందరూ న న్ను పొ గి డా రు నే నం టే క్లా సు లో స్టూడెంట్లందరికీ ప్రత్యేకమైన అభిమానం. మా క్లాసులో మా యింటిపక్క ఇంట్లో అ ద్దె కు ం టు న్న ఓ అమ్మాయి వుండేది. ఆ లమ్మాయికీ మాధవికీ స్నేహం నేను కథలు వ్రాస్తానని ఆ అమ్మాయికి తెలుసు. మా ఇ ద్ద రి మ ధ్య ఓ మాదిరి పరిచయం వుంది ఆ అమ్మాయి మాధవికి నాగురించి చెప్పిందట ఓ రోజు పిక్చరుకెడితే మాధవి, ఆ అమ్మాయి కనిపించారు నన్ను పలకరించింది మాధవి తనకీ కథలు వ్రాయాలనే ఇంట్రస్టు వుందనీ, తనకి కొంత గైడెన్స్ అవసరమని చెప్పింది. నేను వ్రాసిన కథలన్నింటినీ చదివాననీ, బావున్నాయనీ నన్ను పొగిడింది ఎలాగైనా తనని కూడా ఓ రచయిత్రిని చెయ్యమని అడిగింది నేను చాలా అదృష్టవంతుడినని కూడా అన్నది మాధవి.

విశ్వనాథంగారు హార్లిక్స్ తాగి గ్లాసును టేబుల్‌మీద పెట్టారు గ్లాసు తీసుకొని వెళ్లిపోయింది వంట మనిషి కర్చీఫ్‌తో పెదవులను తుడుచుకొని నావైపు చూశారు ఆయన నేనూ ఆయనవైపే చూస్తున్నాను. "నా కథ ఇంట్రస్టింగ్‌గా వుందా" అని అడిగారు, నవ్వుతూ తల వూపాను "లవ్ స్టోరీలు ఇంటరెస్టుగానే వుంటాయి" అంటూ మళ్లీ మొదలుపెట్టారు

"తర్వాత నాకూ కళావతికీ మధ్య ఆకర్షణలు పెరిగాయి రోజుకు ఒక్కసారైనా ఇద్దరం కలుసుకోకుండా నిలవలేక పోయేవాళ్లం. పరిచయం స్నేహంగా, స్నేహం ప్రణయంగా, ప్రణయం పె ళ్లి వ ర కూ వచ్చింది ఇద్దరం పెళ్లి చేసుకుందామని అన్నది కళావతి ఓ రోజు మేమిద్దరం సినిమా హాల్లో కల్సుకున్నప్పుడు చేసుకుంటానన్నాను మళ్లీ తనే ఓ సందేహాన్ని వెలిబుచ్చింది కళావతి అదేమిటంటే తన తండ్రి మా పెళ్లికి అంగీకరించడేమోనని. ఎందుకంటే ఆయన గొప్ప ధనవంతుడు. మా ప్రేమ విషయం తన తండ్రితో చెప్పింది కళావతి. నన్ను చేసుకుంటానని కూడా చెప్పిందట. ఆయన నా గురించి వివరాలు తెల్సుకుని నాతో మాట్లాడాలని నన్ను ఆయనను కల్సుకోమని కళావతితో కబురు పంపాడు ఆయన దగ్గరకు వెళ్లటానికి భయపడ్డాను. వెడితే నన్ను తన్ని బయటకు గెంటుతాడేమో అనుకున్నాను భయపడి వూరుకోలేదు కోరుకున్న ఆడదాని కోసం కొండలు పాకటానికైనా సిద్ధపడాలి అందుకే నేను ధైర్యంగా ఆయన దగ్గరకు వెళ్లటానికి నిశ్చయించుకున్నాను "

"విశ్వనాథంగారూ" అంటూ ఎవరో క్లయింట్ రావటంతో ఆయన చెబుతున్నదల్లా ఆగి " జస్ట్ ఎమినిట్ " అని విజటర్స్ రూము వైపు వెళ్లారు. హుందాగా వుంది ఆయన నడక చాలా రీవిగా వుంది ఆయన విగ్రహం ఆరడుగుల ఎత్తు. ఎత్తుకుతగ్గ లావు

విశ్వనాథం గారన్నది నిజం. సరిగ్గా ఆయన జీవితంలో కూడా ఇలాగే జరిగింది. మా ఇద్దరి కథలూ ఒకటే.






తరచు మాధవి నేను కలుసుకుంటూ వుండేవాళ్లం. సాహిత్యాన్ని గురించి గంటల తరబడి మాట్లాడుకునేవాళ్లం. తను వ్రాస కొచ్చిన కథలను నాకు చూపించేది మాధవి వాటినినేను కరెక్టు చేసేవాడిని. మాధవి వ్రాసిన కథకు ఓ పత్రికలో బహుమతి వచ్చింది. దానితో మాధవికి నామీదవున్న ప్రేమ, గౌరవం రెండింతలయ్యాయి తర్వాత సాహిత్యంతోపాటు మాజీవితాల్ని గురించి మాట్లాడుకోటంమొదలుపెట్టాము మామాటలు పెళ్లివరకు వచ్చాయి. 'మీనాన్న మన పెళ్లికి ఒప్పుకోడేమో' అన్నాను మాధవితో. 'మానాన్నసంగతి మీకు తెలీదు అయన తప్పకుండా మనపెళ్లికి అంగీకరిస్తాడు ఆయనకు పేద, గొప్ప భేదాలులేవు. ఆయన సమతావాది' అని చెప్పింది మాధవి. మరురోజు పార్కులో కలుసు కున్నప్పుడు 'మా నాన్నగార్కి మనవిషయం చెప్పాను, ఆయన మిమ్మల్ని చూడాలని మీతో మాట్లాడాలని అన్నారు. రేపు మాఇంటికి రండి' అన్నది మాధవి విశ్వనాథంగారిలాగే నాకూ భయమేసింది. పిల్చి అవమానించి పంపుతారేమోనని భయపడ్డాను కాని మాధవి ప్రోత్సాహకరమైన మాటలవల్ల ఆయనను కలుసుకోవాలనే అనుకొన్నాను.

"విడాకులకేసు. ఎంతత్వరగా తనభార్య తను విడిపోతే అంత మంచిదంటున్నాడు క్లయింట్" అంటూ నవ్వుతూ వచ్చి తన సీట్లో కూర్చున్నారు విశ్వనాథం "పెళ్లి కానంతవరకూ కాలేదని గొడవ. పెళ్లయిన తర్వాతనించీ విడాకు లిప్పించమని గొడవ జీవితమంటే కలుసుకొని మోజుపోగానే విడిపోవటమేనా" అన్నారు ఆయన సిగరెట్ వెలిగిస్తూ...

నవ్వుతూ ఆయనకేసి చూశాను.

లైటరు జేబులో వేసుకుంటూ మళ్లీ తన కథను మొదలుపెట్టారాయన.

"కళావతి పిలుపు ననుసరించి ఆమె తండ్రిని కలుసుకోవటానికి వెళ్లాను. అదే మొదటిసారి కళావతి తండ్రిని చూడటం. నాకళ్ళకు పెద్ద విలన్‌లా కనిపించాడు. పెద్దపెద్ద మీసాలు లావుగా పొడుగ్గా వున్నాడు ఆయనను చూడటంతోటే భయమేసింది. ఆయన నన్ను కూర్చోమని అనలేదు అప్పుడే అనుకున్నాను కళావతి నేను విడిపోడం ఖాయమని. నా గురించీ, నా స్థితిగతుల గురించీ అడిగాడు కంచులా మ్రోగింది ఆయన కంఠం చెప్పాను అంతా విని "నాకూతురెక్కడ? నువ్వెక్కడ? నా అంతస్థెక్కడ? నీ అంతస్థెక్కడ? నా కూతుర్ని ప్రేమించడానికి, పెళ్లి చేసుకోటానికి నీకున్న అర్హత లేమిటి? నాకూతురెక్కిన కారుకూడా తుడవడానికికూడా పనికిరావు నువ్వు. అటువంటి వాడివి నాకూతుర్ని ప్రేమిస్తావా?? పెళ్లికూడా చేసుకుంటానంటావా? నీలాంటివాడికి నాకూతుర్నిస్తానని ఎట్లా అనుకున్నావ్? పెళ్లంటే బొమ్మలాట కాదు. జీవితం. పెళ్లయిన తర్వాత కేవలం ప్రేమతోటే బ్రతుకు గడవదు భార్యను పోషించుకోవాలి. మామూలుగా పోషించటం కాదు నేను పోషిస్తున్నట్లుగా ధనవంతుడి కూతురిలా ఇంటినిండానౌకర్లు . కారు .బంగళా.. కోరినన్ని చీరలు కోరినన్ని నగలు. ఆడింది ఆట .పాడింది పాట అట్లా పోషించాలి నీకా స్థోమత వుందా? లేదు. అంత స్థోమతు వుండాలంటే నువ్వు ధనవంతుడవై వుండాలి కాదు నువ్వొక బెగ్గర్‌వి నీలాంటి వాడికి నాకూతుర్నిచూసే అర్హత లేదు. మళ్లీ నా కూతుర్ని చూసినా, మాట్లాడినా నీ అంతు చూస్తాను. గెట—వుట్" అని గెంటిపారేశాడు బయటకు వచ్చేశాను. ఆయనమీద అంతులేని కోపమొచ్చింది. ఆ క్షణంలో నా చేతిలో ఏ కత్తో. తుపాకో వుంటే ఆయనను చంపేవాడిని. లేదుకాబట్టి ఆయన బ్రతికి పోయాడు. తర్వాత కళావతి నన్ను కలవలేదు ఈ సంఘటన జరిగిన నెల రోజులకు కళావతికి గొప్ప ధనవంతుడితో పెళ్లి జరిగింది. నా గుండె మండిపోయింది. మంట చల్లారిన తర్వాత ఆలోచించాను. కళావతి తండ్రి నన్నలా అవమానించడంలో తప్పులేదనిపించింది అయన అన్నడిగిన మాటల్లో అసహజం లేదు నిజమే పెళ్లంటే బొమ్మలాట కాదు జీవితం కళావతినే నేను పెళ్లి చేసుకొని వుంటే ఆమెను పోషించలేను నన్ను పోషించుకునే స్థోమతే నాకు లేదు ఇక కళావతిని ఎట్లా పోషించగలను? అందుకే క్రమంగా కళావతిని మరిచిపోటానికి ప్రయత్నించాను తర్వాత ఓ బుక్‌షాప్‌లో గుమాస్తాగా చేరి బి యల్ చదివాను నా జీవితం మారిపోయింది ఆ బుక్‌షాపు యజమాని తన రెండోకూతుర్నిచ్చి నాకు పెళ్లి చేశాడు ప్రాక్టీసు మొదలుపెట్టాను ఏడాది తిరక్కుండానే చేపట్టిన ప్రతికేసులో విజయం సాధించి మంచి పేరు పొందాను నా అదృష్టం మారింది. రోజురోజుకీ క్లయింట్స్ రావటం ఎక్కువయింది. రెండువేల రూపాయలకు తక్కువ ఆదాయం వచ్చే కేసులను త్రిప్పి పంపేవాడిని అలా చాలా సంపాదించాను. ఈ విశ్వనాథం ధనవంతుడయ్యాడు ఆ నాటి విశ్వనాథంకు ఈనాటి విశ్వనాథంకు పోలిక లేదు ఈనాటి విశ్వనాథంకు కళావతిని చేసుకునే స్థోమతుంది కాని వయసు లేదు. అవకాశంలేదు ఆనాడు కళావతి వుంది. ధనంలేదు ఈనాడు ధనం వుంది కళావతి లేదు ఇప్పటికీ బాధగా వుంటుంది ఈ ధనమే ఆ రోజున వుంటే కళావతి నాదయ్యేదని" అని చెప్పి కొంచెంసేపాగి మళ్లీ అన్నారాయన.

"ఇక నీ విషయానికొస్తాను. నీ కథ నా కథ ఒక్కటే మరి నా కూతుర్ని చేసుకునే అర్హత నీకు వుందా? నా కూతురు నా యింట్లో సుఖపడినట్లు నీ ఇంట్లో సుఖపడగలదా? నువ్వేంపెట్టి దాన్ని పోషిస్తావు? నీకేముందని దాన్ని సుఖపెట్టగలవు? ఉద్యోగంలేదు, ఆస్తిలేదు, అంతస్థులేదు, కారు లేదు, రిఫ్రిజిరేటరు లేదు, ఏమీ

## ఇంతే సంగతులు


- వీ రా జీ

ఉద్యమం ఊపిరై
ఉరిమే మేఘాన్నడుగు
మెరుపు తీగ లెక్కడని ?

చైతన్యం రెక్కలై
ఎగిరే పులుగు
నడుగు వెలుతురెక్కడ
వున్నుందని ?

అసంతృప్తి వ్యసనమై
మూలిగే మూర్ఖుణ్ణి
అడక్కు బ్రతుకంటే
ఏమిటని ?

ఊబి లాంటి వాడతడు
పడ్డావా అతని చెలిమిలో
అంతే సంగతులు ...




**WHEN NATURE FAILS**

H New Super eight మరింతఎత్తు,పొడుగు కాగలరు ( 2నుండి 8అం వరకు పూచీ)
For Super Heihtness
మీారూపొడుగు పెరగదలచుకుంటే ప్రపంచప్రఖ్యాతి పొందిన మా హైటెక్స్ HYTEX ఔషధాన్ని వాడండి. వయోపరిమితిలేదు స్త్రీలు, పురుషులు కూడా పుచ్చుకోవచ్చు HYTEX is a great name and meant for popular people. వెల బుడ్డి 1 కి (20 Tabs) Rs 4-75. పోస్టేజి అదనం 3 Phails (60 Tabs) Rs. 14-25. Postage free

**SCIENCE HAS SOLVED THE PROBLEMS**

STOP GREY HAIR పిన్నవారుగా అగుపించండి మీారు పిన్నవారైనట్లే మాకుఅనిపిస్తుంది (Feel) Unobtainable anywhere else in the world. సంవత్సరాలుగా జరిపిన పరిశోదన ఫలితమైన బాల్ కాలా తేల్ BAL KALA TEL New Brilliantine Hair Colour అద్భుతముగ తెల్లజుట్టును శాశ్వతంగా వేళ్లనుంచినల్లబడేట్లు చేస్తుంది వెల బుడ్డి 1కి Rs 4 only. పోస్టేజి అదనం 3బుడ్లు Rs. 8-80 పోస్టేజి ఉచితం తల తెల్లగాగావి, రంగువేసినట్లుగాని అగుపించదు షరా ఉత్తరాలుఇంగ్లీషులో వ్రాయండి

**(Correspond in English)**

**M/S. VICTORIA COMMERCIAL COY,
A M W (4 76) Flat Door No 3883X,
Beat No. 1, Ambala Cantt-133001 (N I )**

## ఒకేకథ రెండు ముగింపులు

లేదు, నీలో ఏంచూసి నా కూతుర్నివ్వమంటావ్ ? నువ్వు రచయితవనా ? నీ రచనలు నా కూతురికి అన్నం పెట్టవు. నే నిలా అడుగుతున్నానని నీకు కోపం వద్దు. ఒక ఆడపిల్ల తండ్రిగా అడుగుతున్నాను, నిజంగా నా కూతురు మాధవిని చేసుకునే అర్హత నీకు వుందా ?'' అని అడిగారాయన నా ముఖంలోకి చూస్తూ.

విస్తుబోయాను ఆయన మాటలు విని. ఆయన నన్ను అలా అడుగుతారని వూహించలేదు , ఊహించని పరిణామం ఆయన ప్రవర్తన ఎంతో సౌమ్యంగా వుంది మొదట్నించి నాతో నవ్వుతూ మాట్లాడారు పైగా నా జీవితంలో కూడా ఇలాగే జరిగిందంటూ తన కథను చెప్పారు ఇలా ప్రవర్తించిన వ్యక్తి నిముషంలో నన్ను ఇలాంటి ప్రశ్నలతో అవమానించారంటే ఆశ్చర్యంగా వుంది అసలు నన్ను ఇన్ని ప్రశ్నలు వేసింది విశ్వనాథం గారేనా అనే అనుమాన మొచ్చింది. వెంటనే మాట్లాడలేకపోయాను, నోట మాట రాలేదు అవాక్కయిపోయాను

కొంతసేపటికి తేరుకున్నాను. ఆయన మీద పట్టరాని కోప మొచ్చింది. మొదట్లో ఆయన మంచి వారని, నిదానస్తులని అనుకున్నాను మాధవి చెప్పినట్లు ఆయనకు పేద, గొప్ప భేదాలు లేవని సమతా వాదని అనుకున్నాను ఆ అంచనా తోటే ఆయనమీది గౌరవాన్ని పెంచుకున్నాను. కాని ఆయన ఇలాంటివారని తనకు జరిగిన అన్యాయమే తను మరొకరికి చెయ్యాలనుకుంటున్నారని తెలిసినపుడు ఆయనమీది కోపం పట్టలేకపోయాను

నాకనులలోకి తీవ్రంగా చూస్తున్నారాయన. కొంచెంసేపు నేనేమీ మాట్లాడక పోవటం చూసి ''మాట్లాడవేం'' అన్నారు.

''మీరిలాంటివా రనుకోలేదు మీకు జరిగిన అన్యాయమే మీరు నాకు చెయ్యాలనుకోటం న్యాయంకాదు ఇద్దరు ప్రేమికుల ను అంతస్తు పేరుతో విడదీస్తే వారిహృదయాలు ఎంత గాయపడతాయో, వారెంత కుమిలిపోతారో మీకు తెలుసు ఆబాధ మీరనుభవించారు రేపు నేననుభవించే బాధ ఎటువంటిదో మీకుతెల్సు. ఇన్ని తెల్సికూడా మీరు నన్ను ఇలాంటి ప్రశ్నలతో అవమానించారంటే మీరెలాంటివారో, మీఆదర్శాలెంత గొప్పవో అర్థమవుతోంది ఆరోజు కళావతి తండ్రి అడిగిన ప్రశ్నలకు మీరు జవాబులు చెప్పలేక పోయారేమో. కాని ఈరోజు అవే ప్రశ్నలడిగిన మీకు నేను జవాబులు చెప్పగలను. మీ కూతురికి కాబోయే భర్తకు మీరు అర్హతలు నిర్ణయించారేమో కాని, నాక్కాబోయే భార్యకు నేను అర్హతలు నిర్ణయించుకోలేదు. మీకూతురు మీఇంట్లో సుఖపడినట్లు మా ఇంట్లో సుఖపడకపోవచ్చు కాని ఉన్నదానితో తృప్తిపడితే అంతకంటే ఎక్కువ సుఖపడగలదు. సుఖానికి మితంలేదు ఈరోజు నాకు ఉద్యోగం లేకపోవచ్చు రేపు దొరక్కపోదనే నమ్మకం నాకుంది. ఉద్యోగం దొరక్కపోయినా అడుక్కువచ్చయినా కట్టుకున్నదాన్ని పోషించగల తెలివితేటలు నాకున్నాయి. మీరనుకుంటున్నట్లు జీవితమంటే కారు, రిఫ్రజిరేటరే కాదు. ప్రేమ అనురాగం కూడా వుండాలి. కేవలం కార్లు, రిఫ్రజిరేటర్లు వున్నవాళ్లంతా సుఖపడు తున్నారంటే నేను నమ్మను. నాదృష్టిలో జీవితమంటే విలువైన వస్తువుల వల్ల వచ్చే సుఖంకాదు తనకున్నదానితో తృప్తిపడటంలో వచ్చే సుఖం ఇదే జీవితం. నేను కోరుకునే జీవితం ఇదే మీరంటున్నట్లు కారు, రిఫ్రజిరేటరు లేకపోతే నాకూతురు సుఖపడదు అనుకుంటే మీకూతుర్ని నేను చేసుకోను. ఆ రెండూ వున్నవాడికే ఇచ్చి చేసుకోండి'' అని విసురుగా కుర్చీని వెనక్కినెట్టి చరచరా బయటకు వచ్చాను గేటు దగ్గరకు వస్తుంటే ఆయన పెద్దగా నవ్వడం వినిపించింది. కోపంతో నా పెదవులు అదురుతున్నాయి. ఒళ్లంతా ఆవేశంతో వూగిపోతోంది నమ్మకంగా యింటికి పిలిచి యిన్ని కథలూ చెప్పి చివరికి యిలా చేస్తారా? నన్నూ మాధవినీ విడదీస్తారా?

''మిస్టర్ శివరావ్'' ఆయన పిలిచారు వెనక్కి తిరిగి చూశాను. ఆయన నన్ను రమ్మని చేత్తో సైగ చేశారు ఆయనలో ఏదో శక్తి వుంది వెళ్లకుండా వుండలేకపోయాను. మళ్లీ ఏం చెబుతారనో ఆశ. వెళ్లాను ''కూర్చో'' అన్నారు కూర్చున్నాను.

''నువ్వు నాకంటే తెలివైనవాడివి పట్టుదలగలవాడివి ఒప్పుకున్నాను కేవలం నీ మనసు తెలుసుకోటానికి నేనిలా ప్రవర్తిం

(32వ పేజీ చూడండి)

# ప్రశ్నావళి

## కె. రామలక్ష్మి

బి. జె. పి. మహబూబునగరు

'క్షమించండి నాకు ఛందస్సురాదు' అన్నారు నిజమేనా ? లేక....

ఇంత చిన్న విషయానికి కూడా అబద్ధం ఆడాలా ? నిజమే ఛందస్సు రాలేదు. పాపం శ్రీ రావూరి దొరస్వామి శర్మగారు తమ శాయ శక్తులా నాకు కాస్త వ్యాకరణం నేర్పాలని అవస్త పడ్డారు. కాని గుర్రాన్ని చెరువుకి తోలించ వచ్చే గాని నీళ్ళు తాగించకలమా ! ఎంతసేపు గురువూ లఘువూ గుర్తించడంలో ఉన్న సరదా గణాల బట్టీలో పనిచేయులేదు ! మరీ కవిత్వం అలా మొగమోటమ్మలా వుంటే ఘోరం !!

ఎమ్. ఎస్. పి. సూళ్ళూరుపేట

మహిళా సంవత్సరంలో మీ మహిళలు హక్కుల కోసం పోరాడటం తప్పితే బాధ్యతలను గుర్తించేట్లు లేరు...

ప్రతి హక్కువెనకా బాధ్యత వుంటుందని ఆడవాళ్ళకీ తెలుసు. కాని బాధ్యతలబరువునే ఇన్నాళ్ళు, ఇన్నేళ్ళు, ఇన్ని యుగాలుగా మోస్తూన్న మన్ని చిన్న పాటు యీ జాతి ఇప్పుడే "మనకి అంతభారం యిచ్చి హక్కులు లేకుండా చేశారే ప్రతిపదికన్నైన నిజాన్ని కనుగొన్నారు. ఆలోచిస్తున్నారు. ఎంతసేపూ బాధ్యతలగురించే ఆలోచించాలా ఆడవాళ్ళు ? వీళ్ళ 'బాండెడ్' లేబరు కాదే !

రాము. వరంగల్

రామలక్ష్మిగారూ రఘుపతి రంగనాయకమ్మగారి రామాయణ విషవృక్షంపై మీ అభిప్రాయం అందిస్తారా ?

అభిప్రాయం చెప్పాలంటే అర్థంకావాలి. విభుద జనులచేతక్షే విన్నంత కన్నంత అసలు రామాయణం అర్థం అయిందనే గట్టిగా చెప్పలేనే ఇక యీ ఆధునిక రామాయణం గురించి ఏం చెప్పను ? దీన్ని అక్కడక్కడ పారాయణ కార్య క్రమాలుగా పెట్టి ముందు ఎహుళ ప్రచారం కానివ్వండి... మెమ్మదిగా అవగాహన అవడం ప్రారంభిస్తుంది.

ఎమ్. ఎ. పి.హెచ్. కాశీబుగ్గ

కుండబద్దలు కొట్టినట్టు జవాబులు రాస్తారే మీరు, అలాంటివారు విప్లవాత్మకమైన కథలు రాయరెందుకు ?

చేత కాక ! 'హో మూక భూస్వాములని కస కస నరికి చంపిందనో కక్షతో కాల్చారనో రాసేస్తే విప్లవాత్మకం అయిపోయి నా కీర్తి ఆచంద్రార్కం వుండిపోతుందా ? మంత్రాలకి చింతకాయలు రాలుతాయా అంటే పాతమాటను, కథల్లో కవిత్వంలో కసాయి వూహలు చొప్పిస్తే విప్లవం అన్నది కొత్త మాటానా ? చూడండి దైనందిన జీవనమే మహాయుద్ధం మనిషికి పోరాటం ఆనాడు

వై. ఎస్. జగిత్యాల

రచయితలు కూడా నవలలు చదువుతారా ?

ఎందుకు చదవరు ? వాళ్ళకిమటుకు కుతూహలం వుండదా హీరోయిన్ ఏమైపోతుందని ? !

డబ్ల్యు. ఎస్. కె. విజయవాడ

అంతర్జాతీయ మహిళా సంవత్సర సందర్భంగా మీరు వంటు మరిచిపోయి వుంటారు మన్ని వచ్చి నేర్పమంటారా ?

వస్తే కద మరిచి పోడానికి ! ఇప్పటిదాకా తిన డమేగాని వండడంచేతకాని మహిళకి. అందుకే వంటలంటే సరదా !

ఎమ్. ఎమ్. విజయవాడ

ఆడవారి మాటలకి అర్థాలే వేరులే దీనిలో చేర్పులు మార్పులు ఏమైనా వున్నాయేమో చూడండి.

బాగుంది. నా దేం కాకి చూపు అనుకున్నారా ? ఒకేపక్కచూసి ఊహించడానికి ? ఈలైను చదవగానే తక్షణం బుర్రలో తిరిగేది 'అహో మగ వారి మాటలకి అర్థాలే లేవులే' కాబోలునని!!

వి. ఆర్. ఆర్. హైదరాబాద్

స్నేహితు లెవరు ?

మన అదృష్టాన్ని దురదృష్టాన్ని కొలిచే థర్మామీటర్లు !

ఈ రోజుల్లో ఏ పని చేయాలన్నా టైము సరిపోవడంలేదు...

పొరపాటు ఏ నిరక్షరాస్యుడినైనా అడగండి టైము లేదనేవాళ్ళ 'ఉన్నకాటికే వుంది కదా' అంటాడు.

విజయ సౌజన్య. హైదరాబాదు

ముక్తి అన్న పదానికి అర్థం ఏమిటి ?

విముక్తి: కష్టాలనుంచో, సుఖాలనుంచో, మంచినుంచో చెడునుంచో, దేన్నించైనా విముక్తి లభించడమే కద ముక్తి.

వి. ఎస్. ఆర్. సికింద్రాబాదు

పెళ్ళి చేసుకోకపోతే నేం ?

పేచి పడ్డానికైనా ప్రేమ పంచుకుందుకైనా ఇద్దరు కావాలి. అందుకు.

సంతోషంగా వుండాలంటే ఏం చెయ్యాలి?

ఉన్నది సరిపెట్టుకోవడం, అవసరాలుతగ్గించుకోవడం ఈ రెండే పద్ధతులు సంతోషంగా వుండడానికి !

డి. జె. కాశీబుగ్గ

నీరుపల్లమెరుగు నిజము దేవు డెరుగు మరి మనిషి ?

గాలివాటు మెరుగు ! !

---

చాను. నువ్వన్నట్లు నాకు జరిగిన అన్యాయం నీకు నేనే తిరిగి చెయ్యడం న్యాయంకాదు. ఆ బాధ నాకు తెలుసు. అనుభవించాను. వాలో నేనే కుమిలిపోయాను. రేపు నువ్వూ అంతే. తెలిసి తెలిసి నిన్ను ఆ బాధకు ఎట్లా గురిచేస్తాను? రేపు నువ్వూ ధనవంతుడివి కావచ్చు. ఈ రోజు నా కూతుర్ని చేసుకోటానికి లేని అర్హత ఆ రోజు రావచ్చు. కాని ఆ రోజుకు నువ్వు కోరుకున్న అమ్మాయి మరొకరింటి యిల్లాలవుతుంది. అప్పుడు అర్హత వుండీ చేసేదేమీలేదు. ఈరోజు నీకు ఉద్యోగం లేకపోవచ్చు. కాని నేను తల్చుకుంటే నీకు ఈ క్షణాన ఉద్యోగ మిప్పించగలను. ఈరోజు నీకు కారు, రిఫ్రిజిరేటరు లేకపోవచ్చు. కాని

## ఒకేకథ రెండు ముగింపులు

(18వ పేజీ తరువాయి)

నా కూతుర్ని చేసుకున్న మరుక్షణం నుంచి అవి నీవే. ఎందుకంటే నాకు కూతురైనా, కొడుకైనా మాధవే. అంటే నా ఆస్తంతా నా కూతురిదే. నా కూతుర్నే నీ చేతుల్లో పెడుతున్నప్పుడు ఈ ఆస్తిని నేనేం చేసుకుంటాను? అంతా నీదే. అంటే నేను కోరుకునేఅర్హత నీకు పెళ్ళయిన తర్వాత వస్తుంది. అందుకే నీకు నా కూతురు 'మాధవినిచ్చి పెళ్ళి చేద్దామనుకుంటున్నాను" అన్నారు విశ్వనాథం నవ్వుతూ..చాలా ప్రశాంతంగా వుంది ఆయన ముఖం.

కలోనిజమో అర్థంకాలేదు.ఇంతకుముందు నన్ను అవమానించిన విశ్వనాథంగారేనా ఇలా మాట్లాడింది?! నమ్మశక్యం కాకుండావుంది. లీడింగ్ లాయర్ విశ్వనాథంగారి ఎకైక కూతుర్ని ఓ పేదవాడికిచ్చి...అయన మంచితనాన్ని, ఉదారస్వభావాన్ని, ఆయన గొప్పతనాన్ని అంచనా వేసుకోలేకపోయాను. ఇటువంటివ్యక్తినా నేనుతప్పుగాలంచనావేసుకుంది? ఏం మాట్లాడాలో, ఎలా ప్రవర్తించాలో ఆ క్షణంలో నాకు తెలీలేదు. ఆయన ఇంకా నవ్వుతూనే వున్నారు నాకేసి చూస్తూ.

చివరికి లేచి నిల్చుని "మిమ్మల్ని అపార్థం చేసికొని ఇష్టం వచ్చినట్లు మాట్లాడాను, క్షమించండి" అ న్నాను రెండు చేతులు జోడించి నమస్కరిస్తూ.